మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 7 ఆగస్టు 2024 పేజీలు 8


## జూరాలకు క్రమంగా తగ్గుతూ వస్తున్న ప్రవాహం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఆల్మట్టి ప్రాజెక్టు ,నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి క్రమంగా వరద ప్రవాహం తగ్గుతూ వరద నీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 2,52,000 క్యూసెక్కుల నీరు వస్తుందని అధికారులు తెలిపారు. అంతే మొత్తంలో దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 33 గేట్లు తెరిచి 2,22,766 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 22,421 క్యూసెక్కుల నీటిని , భీమా లిఫ్ట్ 2కు 750 బీమా లిఫ్టు 1కు 650 కోయిల్ సాగర్ కి 315 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 70 కుడి కాలువ ద్వారా 717 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 820 , సమాంతర కాలువల ద్వారా 850 ఆర్డీఎస్ లింక్ కెనాల్ కు 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8,415 టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు ప్రాజెక్టు నుంచి 2,49,359 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# తుమ్మెళ్ళ లిఫ్టు నీటి విడుదలలో గందరగోళం





- ఎమ్మెల్యే విజేయుడు, మాజీ ఎమ్మెల్యే సంపత్‌ల హైడ్రామా
- నీటిని వదిలే దాకా లిఫ్టు నుండి కదులనన్న : సంపత్
- రైతుల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే విజేయుడు

**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం తుమ్మిళ్ళ రిజర్వాయర్ వద్ద మంగళ వారం నీటి విడుదల విషయంలో గందరగోళం నెలకొంది. తుమ్మిళ్ళ లిఫ్ట్ వద్ద ఎమ్మెల్యే విజేయుడు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ల మధ్య హైడ్రామా జరిగింది. ఎవరికి వారుగా నీటిని విడుదల చేసేందుకు లిఫ్ట్ ఆన్ చేయగా అధికారులు, రైతులు అయోమయానికి గురైయ్యారు. నీటిని వదిలేదాకా లిఫ్ట్ నుండి కదలను అని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నిరసన తెలపగా, రైతుల సంక్షేమమే ధ్యేయం అని ఎట్టి పరిస్థితుల్లో నీటిని పద్ధతి ప్రకారం వదలాల్సిందేనని ఎమ్మెల్యే విజేయుడు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా రెండు వర్గాలుగా నిరసనలకు దారితీయడంతో నీటి విడుదల వివాదాస్పదం అయింది. రైతుల కళ్ళలో కాంతి చూడటం కోసం ఆర్డీఎస్ కాలువకు నీరు పారించేంతవరకు తన ప్రతి రక్తబోటును ధారపోస్తానని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తన ఆవేదన వ్యక్తం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండలం తుమ్మిల రిజర్వాయి దగ్గర మంగళవారం రోజు తుమ్మిల లిఫ్ట్ వద్ద ఎమ్మెల్యే విజయుడు దొంగ చాటుగా అధికారులను నిర్దేశించిన సమయం కంటే రెండు గంటల ముందే తుమ్మెద లెఫ్ట్ దగ్గరకు వచ్చి అధికారులను ఇబ్బంది పెట్టి రాజకీయ లబ్ధి కోసం మోటార్లను ఆన్ చేయడం సిగ్గుచేటని అన్నారు. పైపుల ప్రెషర్ తగ్గించడానికి అవసరమయ్యే ఎయిర్ వాక్యం పెలాన్ సిద్ధంగా లేదు అని అధికారులు చెప్పినప్పటికీ ఎమ్మెల్యే విజయుడు వినిపించుకోకుండా బటన్ నొక్కి ఫోటోలకు ఫోజులు కొట్టి అక్కడి నుంచి హుటాగొట్టిన వెళ్లిపోయారని అన్నారు.

అనంతరం అధికారులు పైప్ లైన్ వ్యవస్థ దెబ్బతింటుందని వెంటనే మోటాలను బందు చేయడం జరిగిందన్నారు. అనంతరం తుమ్మిళ్ల లిఫ్ట్ దగ్గరకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అధికారుల సమన్వయంతో మోటర్లను తిరిగి ప్రారంభించాలని అనుకున్నారు. కానీ అధికారులు మోటర్లు సిద్ధం చేయడం కోసం సమయం అడిగారని తెలిపారు. ఎమ్మెల్యే విజయుడు అక్కడ



జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని విజయుడుని అతని అనుచరులను పోలీసులు చెదరగొట్టి పంపించారన్నారు. తుమ్మిల లిఫ్టు నీటి విషయమై తెలుసుకున్న సంపత్ కుమార్ అధికారులతో మాట్లాడి తిరిగి మోటార్లను ఆన్ చేయాలని అధికారులను కోరారు. స్థానిక ఎమ్మెల్యే విజయుడు మంగళవారం నీటిని వదలవద్దు అని అధికారులను ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. నీటిని వదిలి రైతులకు న్యాయం చేసే వరకు నేను ఇక్కడి నుంచి కథలను అని అక్కడే కూర్చొని రైతులతో లిఫ్ట్ పైలన్ల వద్ద బయట నుంచి నిరసన తెలిపారు. వెంటనే కలెక్టర్ సంబంధిత ఇరిగేషన్ అధికారులతో ,వ్యవసాయ శాఖ మంత్రితో, మాట్లాడి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అధికారులతో కలిసి ఎట్టకేలకు మోటార్లను ప్రారంభించి నీటిని కిందకు వదిలారు. కొద్దిసేపు తొమిల్లా లిఫ్ట్ దగ్గర రసభాస నీటి విడుదల విషయంలో కొనసాగింది. రైతుల కొరకు తుమ్మెల లిఫ్టును వదిలేదాకా ఇక్కడి నుండి కదిలేదే లేదని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అక్కడికి వచ్చిన రైతులతో కలిసి అక్కడే కూర్చున్నారు. ఎమ్మెల్యే విజయుడు తుమ్మెల రిజర్వాయర్ నీటిని ఎలా విడుదల చేశారని అందర్నీ కలుపుకొని పోవాలని అంటూ ఆయనతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలతో ధర్నా



నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ్ తుమ్మెల రిజర్వాయర్ వాటర్ ను విడుదల చేసే సమయంలో అందర్నీ కలుపుకొని పోయే ప్రయత్నం చేయాలి కానీ అధికార పార్టీ రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి పాటిస్తున్నడని రైతు కష్టాలను పట్టించుకోవడం లేదని తుమ్మెల రిజర్వాయర్ దగ్గర ధర్నా చేశారు అన్నారు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల మధ్య రైతులు నలిగిపోతున్నామని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** గిరిజనుల ఆచార వ్యవహారాలు,సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రోహిత్ గోపిడి, లతో, కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన, ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీ స్థానిక ప్రజల హక్కులను ప్రోత్సహించడానికి మరియు రక్షించడానికి అంకితం చేయబడినది ప్రపంచ ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవం అని జిల్లా కలెక్టర్ తెలిపినారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్య రాజ్య సమితి ప్రకటించిందని. అని జిల్లా కలెక్టర్ తెలిపినారు . ఐటీడీఏ మన్ననూరు వారి ఆధ్వర్యంలో మన్ననూరులోని ఐటీడీఏ కళ్యాణ మండపం నందు కార్యక్రమం, ఆదివాసి ఉద్యోగులను, విశ్రాంత ఆదివాసి ఉద్యోగులను సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివాసి ప్రజలతో ర్యాలీ నిర్వహించనున్నట్లు వన మహోత్సవంలో ఆదివాసి ప్రజలను ఈ వేడుకలకు హాజరయ్యేలా ఆదివాసి సంఘాలు కృషి చేయాలన్నారు. 1000 మందితో నిర్వహించనున్న ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. అందుకు కావలసిన ఏర్పాట్లు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆదివాసి ప్రజల జీవన విధానం గురించి విద్యార్థులతో వ్యాసరచన, చిత్రలేఖన, ముగ్గుల పోటీలను నిర్వహించాలని డి టి డబ్ల్యు ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు, జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

## కళ్యాణ లక్ష్మి, శాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి





**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** కళ్యాణ లక్ష్మి శాదీముబారక్ చెక్కులను, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి లబ్ధి దారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తుందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పని చేస్తుంది అని అన్నారు.అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ప్రత్యేక రాష్ట్ర విభజన విషయంలో ఆయన చేసిన కృషి మరువలేనిది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాన్య నాయక్ గిర్దావార్ కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య డీసీసీ ఉపాధ్యక్షుడు రంగారావు పీసీసీ కార్యదర్శి జహీర్ అక్తర్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాసు యాదవ్ యువత మండల అధ్యక్షుడు రాజశేఖర్ డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్లా రవి ఫిషరీస్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి కోట్ల రాజేష్ కొల్లి నర్సింహులు హజహర్ అలీ శ్రీహరి నవాజ్ రెడ్డి నీల్య నాయక్ మహిళా అధ్యక్షురాలు మీనాక్షి వెంకటేష్ గౌడ్ బంక వెంకటయ్య పుట్టి ఆంజనేయులు బంక మల్లేష్ బంక ఆంజనేయులు శివ కుమార్ రవిందర్ రెడ్డి భూపాల్ రెడ్డి షబ్బీర్ అలీ మైనోద్దీన్ ఖాజా మైనోద్దీన్ అంబదాస్ నాయక్ నర్సింహులు నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి చెక్కులు. పంపిణీ

## ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని మంగళవారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మంగళవారం నాడు .సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అందించారు. దేవరకద్ర మండలానికి 53 చెక్కులు, మరియు కౌకుంట్ల మండలానికి చెందిన.13 చెక్కులను వివిధ గ్రామాల లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని, పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు ఎం. రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. కిషన్ రావు, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కోన రాజశేఖర్, రాంపండు, వేణుగోపాల్ రెడ్డి, ఎండి ఫారుక్ అలీ, పుట్టపల్లి బాబు రెడ్డి, ముచ్చింతల గోవర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, గోపాల్, భరత్, కౌకుంట్ల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ ,ఆంజనేయులు, జయన్న, మహేష్ ,ఆశన్న, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే ఇంట్లో చోరీ

- ఆరు తులాల బంగారం
- కిలో వెండి.17 ఏళ్ల వేలు ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల ప రి ది. లో ని వాడియాల్ గ్రామం లోని ఓ ఇంట్లో మంగళవారం పట్టపగలే కుర్తి తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్రామస్తులు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం. పెద్ద నాగయ్య భార్యతో కలిసి గ్రామ సమీపంలో ఉన్న తన వ్యవసాయ పొలానికి వెళ్లారు తాళం వేసిన ఇంటిని దొంగలు గుర్తించారు తాళం తీసి బీరువాలో ఉన్న ఆరు తులాల బంగారం 17వేల రూపాయలు కిలో వెండిని ఎత్తుకెళ్లారు తన బందుకు డబ్బులు అవసరం ఉండడంతో ఇంటికి వచ్చి చూడగా డబ్బులు బంగారం వెండి కనిపించకపోవడంతో లబోదిబోమంటూ రోదించారు చుట్టుప్రక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అక్రమంగా పట్టా పొందిన భూమిపై ఫిర్యాదు

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని చౌడూర్ గ్రామానికి చెందిన 233 సర్వే నంబర్ లో 5.05 గుంటల భూమిని అక్రమంగా పట్టా పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్లో ఓ రైతు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

# ఆర్ఎంపిలు స్థాయికి మించి చికిత్సలు చేస్తే చర్యలు

- ప్రథమ చికిత్స అనే బోర్డులో ఎటువంటి ప్లస్ మార్క్ ఉండరాదు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్ కె సిద్ధప్ప



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆర్ఎంపిలు స్థాయికి మించి చికిత్సలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్ కె సిద్ధప్ప అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉన్న ఆర్.ఎం.పి లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి చికిత్సల పరిధి గురించి అవగాహన కల్పించారు. ఇటీవల గద్వాల మండలం లోని గోన్పాడు గ్రామంలో ఆర్.ఎం.పి నరేందర్ రెడ్డి , తన స్థాయికి మించి రోగులకు చికిత్సలు నిర్వహించడం గురించి, కొంతమంది రోగులకు అస్వస్థత కావడం జరిగిందన్నారు. ఈ విషయం గురించి ఉప్పేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏంజెల్ ద్వారా గోన్పాడు గ్రామంలో, ఆర్ఎంపి నరేందర్ రెడ్డి రోగులకు చేసిన చికిత్సలు, చేసిన టెస్టుల గురించి, ఇచ్చిన మందుల గురించి , ఎంక్వయిరీ చేసి, రిపోర్ట్ తయారుచేసి, రిపోర్టును జిల్లా కలెక్టర్ కు అందజేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, తమ స్థాయికి మించి చికిత్సలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రథమ చికిత్స అనే బోర్డు రాసుకోవాలని, ఎటువంటి ం (ప్లస్ మార్క్) (రెడ్ లేదా గ్రీన్) మార్కు ప్రథమ చికిత్స బోర్డుపక్కల రాయకూడదని, రోగులకు ఎటువంటి ఐవీ ఫ్లూయిడ్స్, యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, స్థిరాయిడ్స్, మందులు ఇవ్వకూడదని, ప్రథమ చికిత్స కేంద్రంలో ఎటువంటి మంచాలు, ఐ వి స్టాండ్స్, ఐ వి ఫ్లూయిడ్స్, నెబులైజర్, ఎక్కువ మొత్తంలో మందులు, ఉంచుకోకూడదని, ప్రైవేట్ హాస్పిటల్ కు రెఫర్ చేసే రిఫరల్ స్లిప్పులు, ప్రెస్క్రిప్షన్ ప్యాడ్స్ ఉండకూడదని, ఎట్టి పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు అదే విధంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు చికిత్స నిర్వహించకూడదని ఆదేశించారు. నిబంధనలు పాటించని ఆర్ఎంపిలపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప్పేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏంజెల్, కె. మధుసూదన్ రెడ్డి, ఇంచార్జ్ డిప్యూటీ. డెమో పాల్గొన్నారు.

# నడి రోడ్డుపై మురికి నీళ్లు పట్టించుకోని అధికారులు గ్రామపంచాయతీ నిధులు లేవంటున్న అధికారులు





**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** వెంకటేశ్వర్ల బావి లో తుర్కపల్లి కు వెళ్లే దారి మధ్యన వర్షపు నీరు నిలవడంతో దుర్వాసనతో వెదజల్లుతున్న మురికి నీళు పట్టించుకోని అధికారులు దానిపై పంచాయతీ సెక్రెటరీ చేపిన వినిపించుకోవడం లేదు ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలకు తీవ్ర అనారోగ్యాలకు గురి అవుతున్నారు ఇప్పుడు సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న సందర్భంలో కూడా ఇలాంటి వాతావరణాన్ని చూసి చూడనట్టుగా ఉంటున్న గ్రామపంచాయతీ ఇదేనా స్వచ్ఛతనం పచ్చదనం పరిశుభ్రత పరిరక్షణ అంటే ఏమిటి ఈదైన అధికారులు పట్టించుకుని సీసీ రోడ్డు మరమత్తులు చేపట్టాలని గ్రామ ప్రజలలు చెబుతున్నారు.

# యం.పి చెప్పినా అధికారులు మారరా? మాజీ ఎంపీటీసీ జి.బలరాంరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా పార్లమెంట్ పరిధిలోని అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్ ను పాటించకపోవడం దారుణమని యం పి డికే అరుణ చెప్పినా అధికారులు మారకపోవడం సరికాదని మాజీ ఎంపీటీసీ జి. బలరాం రెడ్డి,అన్నారు ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఎక్కడికక్కడ ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి తో పాటు ఆయా మండలాలలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఏ పార్టీ వారు ఉన్నప్పటికీ వారి పరిధిలోని ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలకు గాని రాజకీయాలకు అతీతంగా ఆయా కార్యక్రమాలలో శిలాఫలకాలపై వారి వారి పేర్లు వేయడం సంబంధిత అధికారులు, జిల్లా స్థాయి కలెక్టర్లు చూడాల్సిన బాధ్యత అని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఒక పార్లమెంట్ మెంబర్ డీకే అరుణ తో ప్రోతో కాల్ రగడ ప్రారంభమైతే సోమవారం మహబూబ్ నగర్ నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి పేర్లు,ఫోటో వేయకపోవడంతో పరాకాష్టకు చేరిందన్నారు ఈ బాధ్యతను ఎమ్మెల్సీ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు సరి చూసుకునే అవసరం ఉందని ఒకవేళ చూసుకోకపోతే భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఈ విషయాన్ని ఆయా కలెక్టర్లపై కేంద్ర ప్రభుత్వం వరకు పోవడానికి కూడా సిద్ధంగా ఉందని,గతంలో పార్లమెంట్ ఎన్నికలు తర్వాత కొత్తగా ఎన్నికైన పాలమూరు ఎంపీ పేరు తో మొదలైన ప్రోటోకాల్ రగడ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి పేరుతో పరాకాష్టకు చేరిందన్నారు. వీటిని ఇక ముందు ముందు ఆయా జిల్లాల కలెక్టర్లు సరిచూసుకోకపోతే ఈ విషయాలపై పార్టీల రగడాలు మొదలయ్యే ప్రమాదం ఉందనీ కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని కాచ్ వార్ మాజీ ఎంపీటీసీ బలరాంరెడ్డి అన్నారు.

# బదిలీపై వెలుతున్న ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సునీతా, కృష్ణ లు పదోన్నతి బదిలీపై వేరే పాఠశాలకు వెలుతున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుమాల రేవతి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులను విద్యార్థులతో కలిసి శాలువా, పూలమాలలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యకు దూరమౌతున్న విద్యార్థులను పాఠశాల బాట పట్టించి, విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కల్పించి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు జ్యోష్న,మహేష్, ఆంజనేయులు, వీరన్న గౌడ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఖాజా బీ గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## వరి నాట్లు వేసి బీజేపీ నాయకుల నిరసన



**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో రోడ్లపై నిలిచిన వర్షం నీటిలో పోయినారు నాట్లు వేసి నిమిత్తం గా నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్న రోడ్డు పనులు పూర్తి చేయలేకపోవడం చూస్తుంటే ప్రజా సమస్యలపై పరిష్కారం పట్ల ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తుందన్నారు స్థానిక ఎమ్మెల్యే కేవలం సమీక్షల పేరుతో కాలం వెల్లదీస్తున్నారు తప్ప పనులు పూర్తి చేయడంలో చిత్తశుద్ధి కనపడటం లేదన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం అనే కొత్త నాటకాన్ని తెరపైకి ఇచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పి కలిగే విధంగా ఈ యొక్క స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ఊరికి ఊరే రోడ్లు నిండా వర్షపు నీరు నిలిచి దోమకాటుకు ఊరు మొత్తం చికెన్ గున్య ప్రబలుతున్న పది రోజుల ఒకసారి కూడా ఫ్లీజ్ పౌడర్ చల్లడం లేదని వారం బండి పడ్డారు. అధికారులు వెంటనే స్పందించి ఈ గుంతల భయమైనటువంటి రోడ్లను పూడ్చి రోడ్లపై నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జంగయ్య చంద్రశేఖర్ బాలు అరవింద్ రాములు శేఖర్ మహిళలు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గత ఐదు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఎంఎల్ఏ కసిరెడ్డి నారాయణ రెడ్డి గత నెల రోజుల క్రితం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, స్థానిక కౌన్సిలర్ లు, నాయకులు, లబ్ది దారులతో కలిసి ఇళ్లను పరిశీలించారు. ఎమ్మెల్యే నిధుల నుండి రూ. 20 లక్షలు మంజూరైనట్లు ఆనంద్ కుమార్ తెలిపారు. త్వరలో పనులు పూర్తి చేసి ఎమ్మెల్యే సహకారంతో డబల్ బెడ్ రూమ్ ఇళ్ళను లబ్ధిదారులకు పంపిణి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు షాన్ వాజ్ ఖాన్, హన్మ నాయక్, పాండు రంగా రెడ్డి, షాకీర్, ఖుదుస్, శ్రీకాంత్, శేఖర్, సైదులు, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఆరిఫ్, ముక్తార్, విక్కీ, మహిళ సంఘము నాయకురాలు రేష్మ, సిపిఎం నాయకులు ఆంజనేయులు, లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

## ఈ నెల 10,11,తేదిలలో కవిత్వం, పాటపై సదస్సు

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త అద్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 10,11,తేది శని, ఆదివారం రోజులలో కవిత్వం, పాటపై రెండు రోజుల సదస్సు నిర్వహిస్తున్నట్లు నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్ష కార్యదర్శులు వనపట్ల సుబ్బయ్య,వహీద్ ఖాన్ లు తెలిపారు. ఈరెండు రోజుల సదస్సుకు ముఖ్యఅతిథులుగా శాసనమండలి సభ్యులు కవి గాయకుడు దేశపతి శ్రీనివాస్, ప్రసిద్ధకవి విమర్శకులు సీతారాం,కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత డా.పసునూరి రవీందర్,కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి ,అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లికార్జున్, ప్రముఖ కవులు నాగవరం బాల్ రాం భీంపల్లి శ్రీకాంత్‌లు కవిత్వం పాట అంశాలపై ప్రసంగిస్తారని వివరించారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి జిల్లా కవులు,గాయకులు రచయితలు, విద్యార్థులు సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య నెలపొడుపు సాహిత్య సంస్కృతిక వేదిక కోరారు.

## పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి దాదాపు నాలుగు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ లబ్ధిదారులకు తాళాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు, కాలయాపన చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు, ఈ సమావేశంలో సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పులిజాల పరశురాములు, సిపిఐ వంగూరు మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, బీస జగన్, నాయకులు కాశన్న, రాజు, పురుషోత్తం, ఈశ్వర్, పరశురామ్, మహేష్, తదితరులు ఉన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎల్.ఆర్.ఎస్(ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధించిన అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్ నందు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ కింద మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తుల మొత్తం సంఖ్య, ఏర్పాటు చేసిన బృందాల సంఖ్య, వాటి విభజన విధానం, అవసరమైన సిబ్బంది సంఖ్య, దరఖాస్తులను ఎలా వర్గీకరించారో అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన బృందా లకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతందని అన్నారు. ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ ఆన్లైన్ లో దరఖాస్తుల పరిశీలన కోసం అధికారులకు లాగిన్ ఐడీలను అందిస్తారని వివరించారు. ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆ దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అనంతరం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలో చేపడుతున్న వివరాలను మున్సిపల్ వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జడ్పీ సీఈఓ కాంతమ్మ, ఎ.ఓ వీరభద్రప్ప, ఇరిగేషన్ ఈ.ఈ. శ్రీనివాస్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ మండలంలో ఫేక్ విలేకరుల చలామణి...!

- ఏ దినపత్రికలో పనిచేయకున్న వివిధ కార్యక్రమాలకు హాజరు..?
- రిపోర్టర్ల మంటూ అధికారులతో రాజకీయ నాయకులతో బేరాసాలు...
- ఫేక్ విలేకరుల పట్ల జాగ్రత్తగా ఉండాలంటున్న వర్కింగ్ జర్నలిస్టులు...

**బాలానగర్ మేజర్ న్యూస్ :** మండలంలో ఫేక్ విలేకరులుగా చలామణి అవుతూ ప్రభుత్వ కార్యాలయంలో రాజకీయ నాయకులతో బేరసరాలు చేస్తూ బ్లాక్ మెయిలింగ్ పాల్పడుతున్నారని పలుఉరు ఆరోరోపిస్తున్నారు ఇటు ప్రింట్ మీడియా దినపత్రికలలోగాని ఎలక్ట్రానిక్ మీడియాలో కానీ పనిచేయకున్నా జర్నలి స్టులుగా చెప్పుకుంటూ వసుళ్ళకు పాల్పడుతున్నారని? పలు ఆరోపణ మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల కంటే ముందే ప్రభుత్వ అధికారిక కార్య క్రమాలలో పాల్గొంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అక్షర ముక్కరాని కొంతమంది రిపోర్టర్లుగా చెల్లమణి అవుతూ బెదిరింపులకు పాల్పడు తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదివరకే కొన్ని విషయాలలో తల దూర్చిన సందర్భంగా పలు ప్రభుత్వ శాఖల అధికారుల నుంచి వార్నింగ్ లు తీసుకున్నప్పటి వీరి బుద్ధి మారడం లేదన్న విషయాలు బయటకు వస్తున్నాయి విలేకరులుగా చలామణి అవుతున్న ఇలాంటి నకిలీ రిపోర్టర్లను గుర్తించి వారి భరతం పటాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రాజకీయ నాయకులు అధికారులు ప్రజలతో పాటు వర్కింగ్ జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు.

# గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా రమేష్ నాయక్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా జడ్చర్లకు చెందిన వడిత్య రమేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లోని ఏబిఎస్ఎస్ కార్యాలయంలో గిరిజన విద్యార్థి సంఘం జాతీయ,రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్,మహాత్మ జ్యోతిబాపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయుల స్ఫూర్తితో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేశామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యామని, అదేవిధంగా గిరిజనుల చిరకాల ఆకాంక్ష మాతండాలో మారాజ్యం, మెమెంత మందిమొ మాకంత వాటా అనే డిమాండ్లపై లెక్కలేనన్ని కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు. తాండలను గ్రామపంచాయతీ లుగా ఏర్పాటు, గిరిజన రిజర్వేషన్లు 6 శాతం నుండి10శాతానికి సాధించుకున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాలుగు లక్షల ఎకరాల పోడుభూముల సమస్యలపై పోరాటం చేసి హక్కుదారులందరికి పట్టాలు వచ్చే విధంగా ఉద్యమించామన్నారు. కేంద్రప్రభుత్వంపై పోరాడి గిరిజన యూనివర్సిటీ సాధించు కున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజనుల మీద ఎక్కడ దాడి,హత్యలు,అత్యాచారాలు జరిగినా,అన్యాయం జరిగినా భాదితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడామన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా గతంలో సాధించిన విజయాల స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా అధికారిక సెలవుదినంగా ప్రకటిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జి.ఓ విడుదల చేసేవిధంగా, దేశవ్యాప్తంగా ఉన్న బంజారాలు మాట్లాడే భాష గోర్ బోలి భాషను కేంద్రప్రభుత్వం గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ యందు చేర్చేవిధంగా, తాండలను రెవెన్యూ గ్రామపంచాయతీ లుగా ఏర్పాటు చేసి ప్రతి తండా గ్రామ పంచాయతీకి 5కోట్ల నిధులు కేటాయించే విధంగా, రాష్ట్ర ప్రభుతంలో బంజారాలకు మంత్రివర్గంలో చోటుకల్పిం చేందుకు, జి.ఓ నం.33 ద్వారా గిరిజనులకు కల్పించిన 10 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ యందు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసేందుకు ఉద్యమిస్తామని అన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం,ఆత్మభిమానాల పరిరక్షణకు నిరంతరం పోరాడుతామని తెలియజేస్తూ.. రాష్ట్ర అధ్యక్షుని గా భాద్యతలు చేపట్టేందుకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గిరిజన విద్యార్థి సంఘం జాతీయ,రాష్ట్ర కమిటీకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి పచ్చదనం పర్యావరణాన్ని కాపాడండి : ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల



**మాగనూరు మేజర్ న్యూస్ :** స్వచ్ఛద నం, పచ్చదనం కార్యక్రమం లో భాగంగా రెండవ రోజు మంగళవారం మాగనూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ ఆవరణలో నారాయణపేట జిల్లా ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల మొక్కలను నాటారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత తీసుకోవాలన్నారు. మాగనూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మహిళ సమైక్య ద్వారా మంజూరైన మహిళా శక్తి క్యాంటీన్ కు భూమి పూజ చేశారు. ఈ యొక్క క్యాంటీన్ నిర్మాణం త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చి క్యాంటీన్ ప్రారంభించాలని ఏపీఎంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్, ఇంచార్జ్ ఎంపీఓ విజయలక్ష్మి,ఏపిఎం వనిత కుమారి, మాగనూరు మండలం మహిళా సమైక్య అధ్యక్షురాలు రేణుక, మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులు డి సంతోషి ,మహిళా సమైక్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

**THE COURT OF THE MACT CUM DISTRICT JUDGE: AT MAHABUBNAGAR**
O.P. NO. 497 OF 2019
Between:
Billakanti Pavani & others ... Petitioners.
AND
Thippa Reddy & others ...Respondents.

**NOTICE**

To
5. Billakanti Laxmi Devi W/o B. Venkat Setty, Age; 75 years, Respondents 4 and 5 are R/o Ganganapalli village of Dharur mandal, Gadwal Dist.

Take notice that the above O.P., field for compensation U/s: 166 of M.V. Act, 1988 against the respondent No.1 to 5 and it is posted on 20-08-2024 for your appearance in person or through an advocate in case failed to appear before this Hon'ble Court on 20-08-2024 at 10:30 A.M., otherwise the petition will be decided ex-parte.

"BY RDER OF THE COURT"
**K. SREENIVAS REDDY,**
**Advocate, Mahbubnagar.**
**Cell No. 9848314535**

## నేడు మండల కేంద్రానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ రాక

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జమ్మికింది బాలరాం గౌడ్



**చారకొండ :మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామాల్లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం మండల కేంద్రానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరాం గౌడ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలరాం గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. కార్యక్రమానికి మండలంలోని అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆయన కోరారు.

## రైతు భీమా దరఖాస్తుకు ఏడవ తారీకు చివరి తేదీ

### - ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోండి

### - బాలానగర్ మండలం వ్యవసాయ అధికారి ప్రశాంత్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు రైతు భీమా పథకం కోసం ధరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 07.08.2024 వరకు తెలంగాణ వ్యవసాయ శాఖ వారు సమయం పొడిగించడం జరిగిందని కాబట్టి ఇట్టి అవకాశాన్ని రైతులు అందరు సద్వినియోగం చేసుకొని రైతు భీమా చేసుకోవాలని బాలానగర్ మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రమాదాల నివారణకు గుంతలు పూడ్చిన కానిస్టేబుల్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని బస్ డిపో ఎదురుగా ప్రధాన రహదారి పై గుంతలు ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కల్వకుర్తి ఎస్ఐ మాధవ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ట్రాఫిక్ కానిస్టేబుల్ బాలు నాయక్ మట్టితో గుంతలను పూడ్చారు, సేవ దృక్పథంతో పనిచేసిన కానిస్టేబుల్ బాలునాయక్ ను సిఐ నాగార్జున అభినందించారు.

## వైభవంగా మంగళ గౌరీ వ్రతం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాజ వీధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాసం మొదటి మంగళవారం సందర్భంగా మంగళ గౌరీ వ్రతం వ్రతం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి పాల్గొన్నారు. మహిళా సంఘం అధ్యక్షురాలు మధుమతి, ప్రధాన కార్యదర్శి రవళి, కోశాధికారి జయప్రద, మహిళా మండలి సభ్యులు ఆధ్వర్యంలో గద్వాల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం సహకారంతో వ్రతం దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి హుండీనీ మంగళ వారం లెక్కించారు. స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తజనం కానుకల రూపేనా హుండీలో వేసిన నగదును ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, ఆలయ ఇన్స్ స్పెక్టర్. శ్రీనివాసులు సమక్షంలో హుండీ నీ లెక్కించగా రూ7.36.896 ల ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఎస్ ప్రతాప్ రెడ్డి . వెంకటేశ్వర్ రెడ్డి. శంకర్. భాస్కరాచారి. ఆలయ అర్చకులు. సిబ్బంది. పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులపై శీతకన్ను

### - చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలి - మంత్రిగా డీకే అరుణ హయాంలో నడిగడ్డ శ్యామలం

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై శీతకన్ను ప్రదర్శించడం శోచనయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి అన్నారు. మంగళవారం డీకే బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లాలో గత వారం రోజుల నుండి అన్ని ప్రాజెక్టులు తిరిగి వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేశామన్నారు. వందల కిలోమీటర్ల దూరం ఉన్న శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యాంలు నిండి సముద్రానికి లక్షల క్యూసెక్కులు వృధాగా వెళుతున్నాయి కానీ మన రైతులకు మాత్రం నిర్మించిన రిజర్వాయర్లకు నీళ్లు రాలేదన్నారు. గతంలో మంత్రిగా డీకే అరుణ హయాంలో నడిగడ్డ శ్యామలంగా ఉండేదని, నెట్టెంపాడు ప్రాజెక్టు రెండు లక్షల ఎకరాలకు డిజైన్ చేసి 90% పనులు పూర్తిచేస్తే ఇప్పటివరకు గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం మిగిలిన పనులు కూడా పూర్తి చేయలేదని అన్నారు. ఈ 10 శాతం పనులు పూర్తి చేస్తే రైతులకు రెండు పంటలు పండించే విధంగా ఉంటుందని అన్నారు. గుడ్డం దొడ్డి రిజర్వాయర్ కెపాసిటీ 1.19 టీఎంసీలని, ఇప్పుడున్న నీరు 0.56 టీఎంసీలు, రాలంపాడు రిజర్వాయర్ సామర్థ్యం 4 టీఎంసీలు కాగా ప్రస్తుతం నీరు 1.60 టీఎంసీ లు ఉందని వెంటనే మరమ్మత్తులు చేయించి 4 టీఎంసీల నీటిని నిలపాలని చివరి ఆయకట్ట వరకు నీరు అందించాలని అన్నారు. అలాగే తాటికుంట నీటి సామర్థ్యం 1.50టీఎంసీ లు కాగా ప్రస్తుత నీరు 0.50టీఎంసీ లు , నాగర్ దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం 0.60 టీఎంసీ లు కాగా ప్రస్తుత నీరు 0.25 , ముచ్చోనిపల్లి రిజర్వాయర్ సామర్థ్యం 1.60 కాగా ప్రస్తుతం 0.16 నీళ్లు ఉన్నాయని సామర్థ్యం తగ్గట్టుగా నీటిని నింపి రైతులకు నీళ్లు ఇవ్వాలని అన్నారు. ఆనాడు ర్యాలం పాడు రిజర్వాయర్ ను ప్రారంభించి డీకే అరుణ నాలుగు టీఎంసీల నీళ్లుఇస్తే ఈనాటి వరకు కాలువలకు మరమ్మత్తులు చేయలేదని, ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి చొరవ చూపి కాలువల్లో ముళ్ళ కంపలు తీసి చివరి ఆయకట్టు వరకు నీరందించే విధంగా అధికారులు చొరవ చూపాలని అన్నారు. నెట్టెం పాడు ప్రాజెక్టు ద్వారా ప్రతి ప్యాకేజీ పూర్తి చేయాలని, గట్టు ఎత్తిపోతల పథకం, 99 ప్యాకేజీ లు ఏ బి సి డి లు గా విభజించారు. చాలావరకు పెండింగ్ పనులు అలాగే ఉన్నాయని మెయిన్ కెనాల్ కూడా పూర్తి కాలేదని అన్నారు. పక్కనే కృష్ణ తుంగభద్ర నది వరద వచ్చినప్పటికీ లక్షల క్యూసెక్కు నీరు వృధాగా వెళుతుందని, రైతులకు సాగునీరు లేక కన్నీళ్లు మిగులుతున్నాయని అన్నారు. 105 ,106, 107 ప్యాకేజీ లు మెయిన్ కెనాల్ పనులు పూర్తి కాలేదని, డిస్ట్రిబ్యూటర్ పనులు పెండింగ్లో ఉన్నాయని, మైనర్ కాల్వలో పనులకు కూడా కనీసం పూర్తి చేయడం లేదని అన్నారు. రైతు ప్రభుత్వ పార్టీ అని గత ప్రభుత్వం ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ చెప్పుకొని ఇప్పుడు పంటలు ఎండిపోతున్నాయని ఈ ప్రాంత రైతులు వర్షాల కోసం నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని, చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇస్తున్నారని చెప్పి మోసం చేశారని, ఆర్డీఎస్ కింద 87,500 ఎకరాలకు ఆర్డీఎస్ ద్వారా 15. టీఎంసీలు నీళ్లు అవసరం ఉంటే ఈరోజు ప్రభుత్వం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 4 టీఎంసీ లు నీళ్లు కూడా రాని పరిస్థితి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు దేవదాస్ , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మాణిక్య రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు రజక నర్సింలు, బిజెవైఎం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు తిరుమల్ ,మరియు రాష్ట్ర ఓబీసీ మోర్చకార్యవర్గ సభ్యుడు అనిల్ ,జిల్లా బిజెవైఎం ఢిల్లీవాల క్రిష్ణ, బిజెపి సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, మేడికొండ భీంషేన్ రావు, చెనుగొని పల్లి శ్రీనివాసులు, పవన్, జమ్మి చెడు రాజు, తదితరులు ఉన్నారు.

## సిజనల్ వ్యాధులు ప్రభాలకుండ తగు చర్యలు చేపట్టాలి

### : జిల్లా నోడల్ అధికారిడాక్టర్ వంశీకృష్ణ



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** వర్షకాలంలో ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఆసుపత్రి నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం వీపనగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో వర్షకాలంలో నీటి కలుషితం మూలంగా వచ్చే రోగాలను నిరోదించెందుకు తీసుకొనే చర్యలపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనే విధంగా చూడడంతో పాటు దోమలు. ఈగల నియంత్రణకు ఆరోగ్య రక్షలో భాగంగా బ్లీచింగ్ పౌడర్. ఆయిల్ పౌడర్ స్ప్రేయర్ తోపాటు ఫాగింగ్ చేసే విధంగా కృషి చేయాలన్నారు. అందరి భాగస్వామ్యం ద్వారానే కళనుగుణంగా సంభవించే రోగాలను నియంత్రించంగాలుతామణి ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్యంలో భాగంగా పర్యావరణం చాలా ముఖ్యమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం విజయవంతం కోసం ఆరోగ్య శాఖ పరంగా ముందుండి పనిచేయడంతో మానవజాతి మనుగడకు చెట్లు ఎంత అవసరమో ప్రజలకు వివరిస్తూ ప్రతిఒక్కరు మొక్కలు నాటే విధంగా కృషి చేయాలని సూచించారు. నాటిన మొక్కలను పరిరక్షించడం ద్వారానే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లు రాజశేఖర్. శ్వేత. కరుణశ్రీ సూపర్ వైజర్ దయమని. సిఎచ్ఓ కేశవులు. ఎచ్ఈ కళమ్మ. ఎచ్ఎస్ లు విజయకుమారి.రాములు. జహంగీర్. హెల్త్ అసిస్టెంట్ లు. డిఈఓ రాఘవేంద్ర ఏఎన్ఎంలు. ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలి

### - కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమయ్య






**పాలమూరు మేజర్‌న్యూస్:** హై స్కూల్,కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కేవీపీఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కురుమయ్య అన్నారు. జిల్లాలోని హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు ఐదు కాలేజ్ హాస్టల్ మంజూరు చేయాలన్నారు. గత పదేళ్ల నుండి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెరగడం లేదని వాపోయారు. ధరలు పెరుగు తున్నా మెస్ ఛార్జీలు పెరగనందున విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నెలకు 950 -1500 రూపాయలతో 3పూట లు భోజనం ఎలా అందుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలకు ఇదేళ్లకోసారి జీతభత్యాలు, రూమ్ కిరాయి, ఫోన్ బిల్లులు, పెంచుతున్న ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మెస్ చార్జీలు ఎందుకు పెంచకూడదని ప్రశ్నించారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల బాధలు తెలుసుకోవాలని,హన్వాడ మిడ్జిల్ బాలికల హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు రోగాల బారిన పడకుండా మెడికల్ కిట్ సరఫరా చేయాలని, నెలకోసారి వైద్య పరీక్షలు చేయాలని, మంచి నీటి వసతి కల్పించాలని, ప్లేట్లు,దుప్పట్లు బకెట్లు, గ్లాసులు, బ్యాగులు స్వెటర్స్ వెంటనే సప్లై చేయాలని డిమాండ్ చేశారు. పరిపాలన అధికారి శంకర్ కు వినతిపత్రం ఇచ్చారు. కెవిపిఏ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, భరత్ ప్రశాంత్ మద్దతు తెలిపారు. కెవిపిఎస్ నాయకులు బాలరాజు, మనోహర్, హాస్టల్ విద్యార్థులు క్రాంతి,ప్రతాప్, అనిల్ కుమార్, సచిన్, కురుమూర్తి,మధు పాల్గొన్నారు.

## దళిత మహిళ పై పోలీసులు జరిపిన చిత్రహింస పై న్యాయ విచారణ జరపాలి

### - బి.యస్.పి అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య.



**మక్తల్ మేజర్‌న్యూస్:** షాద్‌నగర్ అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత అనే దళిత మహిళ పై థర్డ్ డిగ్రీ పేరుతో పోలీసులు జరిపిన చిత్రహింస పై న్యాయ విచారణ జరపాలని బి.యస్.పి అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మక్తల్ బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో నివసిస్తున్న సునీత అనే దళిత మహిళను దొంగతనం చేసిందననే నేపంతో థర్డ్ డిగ్రీ పేరుతో ఆమెపై జరిపిన చిత్రహింస సరైంది కాదని అన్నారు. సునీత తన కాళ్లకు ఆపరేషన్ అయిందని చెప్పిన కూడా వినకుండా ఆమెపై విచక్షణ రహితంగా కొట్టి హింసించిన డిఐ రాంరెడ్డి మిగతా పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోని వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సంఘటనపై సిట్టింగ్ జడ్జిచె న్యాయ విచారణ జరిపి సునీత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బియస్‌పి నారాయణపేట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు పరశురాం,నాయకులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఆయుర్వేద డాక్టర్ గాయత్రి

**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోబుధవారం నిర్వహించే ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయుర్వేద డాక్టర్ గాయత్రి అన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ ఆవరణలో, పశువుల దవాఖాన పక్కన నేషనల్ ఆయుష్ మిషన్ తరపున జీరియాట్రిక్ - వయో వృద్ధుల అన్నిరకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వన్నట్లు ఆయుర్వేద డాక్టర్ గాయత్రి అన్నారు. ఈ అవకాశాన్ని 50 సంవత్సరాల వయసు దాటినా వారందరూ వినియోగించుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్ తెలిపారు. ఆయుర్వేద శిబిరానికి ప్రజలు వచ్చేటపుడు తప్పకుండా ఆధార్ కార్డును తీసుకురావాలని తెలిపారు.

## రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

### - రైతు భరోస నిధులు ఎక్కడ??

### - తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసముద్రం రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు అకౌంట్లో రైతు రుణమాఫీ నిధులు జమ చేయాలి ఎలక్షన్ కాకన్న ముందు లేనిపోని హామీలు ఇచ్చిన రేవంత్ సర్కార్ మైకులు పట్టుకుని మాట్లాడిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి రాష్ట్రంలో ఉన్న రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో రాష్ట్రం లో ఉన్న అన్ని బ్యాంకుల దగ్గర రుణమాఫీ కానీ రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో ఒక్కసారి తెలుసుకోవాలని 2018 నుంచి 2023 వరకు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వస్తే రైతుల జీవితాల్లో వెలుగులు నిండుతాయి కానీ కుటుంబంలో ఒకరికి లేదా రేషన్ కార్డు ఉన్నవారికి లేదా రెన్యువల్ చేయాలి లేదా లేనిపోని అడ్డంకులు సృష్టించి ఒకరికి రుణమాఫీ జరుగుతుంది మరొకరికి జరగడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతుల అందరి ఖాతాల్లో నువ్వు వేస్తావ్ అన్న రెండు లక్షల రూపాయలు షరతులు లేకుండా విడుదల చేయాలని. ఒక ఇంట్లో నాలుగు రెండు లక్షల రూపాయల లోను ఉన్నట్లయితే వాళ్లలో మనిషికి 50 వేలు మాత్రమే మాఫీ చేస్తామని జీవో నెంబర్ 67 ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు నారాయణపేట జిల్లాలో లక్ష మంది రైతులకు ఇప్పటివరకు 47 వేల మందికి మాత్రమే మొదటి దఫ రెండవ దఫా రుణమాఫీ చేయడం జరిగిందని అయితే వీటిలో కూడా రేషన్ కార్డు ఆధారంగా మాత్రమే రుణమాఫీ చేశారు ఒక ఇంట్లో నాలుగురు రైతులు రుణాలు తీసుకుంటే వారిలో ప్రతి ఒక్క రైతుకు 50 వేల చొప్పున మాఫీ అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 67 ద్వారా స్పష్టం చేసింది కాబట్టి రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతు తీసుకున్న రుణం రెండు లక్షల వరకు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఈ ప్రభుత్వానికి రాబోవు స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదని తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసముద్రం రామలింగం హెచ్చరించారు.

# స్పీడ్ సైక్లింగ్ పోటీలు... విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

### - తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.మల్లారెడ్డి.






**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.మల్లారెడ్డి ,ప్రధాన కార్యదర్శి విజయ్ కాంతురావు, ఆదేశాల మేరకు,నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో మంగళవారం మరికల్ మండలం కన్మనూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 14 ,17 సంవత్సరాల లోపు బాలబాలికలకు రెండు కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలను నిర్వహించారు, గెలుపొందిన వారికి మెమొంటోళ్లను ,మెడల్స్ ను అందజేసినట్లు బి.గోపాలం తెలిపారు. ఈ పోటీలను పాఠశాల జిహెచ్ఎం బాలనారాయణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం జెండా ఊపి ప్రారంభించారు ఈ పోటీలలో 30 మంది బాల బాలికలు పాల్గొన్నారు.బి .గోపాలం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్టామినాగల క్రీడా ఆణిముత్యాలను వెలికితీయుటకు, ప్రతి పాఠశాలలో సైకలింగ్ పోటీలను సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నామని, సైకిల్ తొక్కడం వలన సంపూర్ణ ఆరోగ్యము, మానసిక ఉల్లాసము ,శారీరక దృఢత్వము, జ్ఞాపక శక్తి పెరుగుతుందని ఆయన తెలిపారు .ఈ పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన వారిని ఈ నెల చివరి వారంలో వరంగల్లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. ఎంపికైన బాలబాలికలు:- పల్లవి, గాయత్రి, మమత ,శివాని, క్రాంతి,సాయికిరణ్ ,గణేష్ ఎంపికయ్యారని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం బాల నారాయణ, పిడి రవికుమార్, ప్రత్యేక అధికారి మురళీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, పాఠశాల మాజీ చైర్మన్ నర్సింహులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, హనుమంతు, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుహాసిని, కళావతి ,సుమలత, పవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులో రాణించాలి

### - మెనూ ప్రమాణాలను పాటించకపోతే చర్యలు తప్పవు - జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి ఫిరంగి



**లింగాల,మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువులో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చునని, మెనూ ప్రమాణాలను పాటించకపోతే శాఖా పరంగా చర్యలు తప్పవని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి (డిటిడివో) ఫిరంగి అన్నారు. మంగళవారం లింగాలలోని గిరిజన బాలుర వసతి గృహం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.బాలికల ఆశ్రమ పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, వంటగదిని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచు కోవాలని తగు సూచనలు చేశారు. విద్యార్థినిల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. వంట వండేటప్పుడు నిబంధనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుని పౌష్టికమైన ఆహారాన్ని అందించా లన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యం,విద్యపట్ల అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కల్పిస్తున్న వసతులను సద్వినియోగ పరచుకొవాలని, ప్రణాళికా బద్ధంగా చదువుకోని మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థినీలకు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా విద్యా ప్రమాణాలు పెంపొందించే విధంగా కృషి చేయాలని బోధన సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎసిఎంఓ తిరుపతయ్య,వార్డెన్లు బాలస్వామి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి న్యాయవాది సంక్షేమం కొరకు కృషి చేస్తా

### - నూతన న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మలిపెద్ది సురేష్ కుమార్



**అలంపూర్ మేజర్ న్యూస్:** ప్రతి న్యాయవాది సంక్షేమ కొరకు తన వంతుగా కృషి చేస్తానని నూతన న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మల్లిపెద్ది సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం రోజు అల్లంపూర్ లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదుల కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నికల అధికారి న్యాయవాది గువ్వల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కమలాపురం కవిత హాజరయ్యారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన కమిటీ న్యాయవాదుల అధ్యక్షునిగా న్యాయవాది మల్లిపెద్ది సురేష్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మలిపెద్ది సురేష్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమ కొరకు తన వంతుగా కృషి చేస్తానని న్యాయవాదులకు ఏ ఆపద వచ్చిన తన ముందు ఉండి వారి సమస్యకు పరిష్కరించే విధంగా ముందు ఉంటానని అన్నారు. ఎన్నో రోజులుగా ఎన్నికలు నిర్వహించకుండా న్యాయవాదుల సంక్షేమం ఆగమ్య గోచరంగా మార్చారని తెలిపారు. న్యాయవాది యాకూబ్ చొరవతో ఎన్నికల ప్రక్రియ మొదలై నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు ఏకగ్రీవంగా అయినా నూతన కమిటీ: 1). న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా మల్లిపెద్ది సురేష్ కుమార్ 2). ఉపాధ్యక్షులుగా యాకూబ్ 3). జనరల్ సెక్రెటరీగా ఆంజనేయులు 4). సహాయ కార్యదర్శిగా చిన్న కిషన్ రావు 5). కోశాధికారిగా గువ్వల శ్రీనివాసులు 6). కార్యవర్గ సభ్యులుగా, తిమ్మారెడ్డి రాజమోహన్ నాగరాజు యాదవ్ వేణుగోపాలస్వామి మహేష్ లైబ్రరీ సెక్రటరీగా నరసింహ మహిళా న్యాయవాది ప్రతినిధిగా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కమలాపురం కవితను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్టర్ ఇసుక టిప్పర్ పట్టుకుని కేసు నమోదు

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కారుకొండ గ్రామ శివారులో శామగడ్డ తాండా మట్టి రోడ్డు మార్గంలో వెల్తున్న అనుమతి లేకుండా వస్తున్న ఇసుక టిప్పర్ ను నవాబ్ పేట పోలీసు కానిస్టేబుల్ లు ముడావత్ నాన్య నాయక్ శెట్టి నాయక్ లు కలిసి పట్టుకుని పోలీసు స్టేషన్కు తరలించారు . టిప్పర్ ను విడిచిపెట్టి డ్రైవర్ వెళ్ళి పోవడం వల్ల వేరే డ్రైవర్ సహాయంతో పోలీసు స్టేషన్కు తరలించి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కేసు నమోదు చేసి టిప్పర్ యజమాని ఎవరనే విషయం పై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు

సూర్య
www.suryaa.com
బుధవారం
7 ఆగస్టు 2024

## విద్యుత్ ప్రమాదానికి గురైన మహిళలకు 5000 ఆర్థిక సాయం



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నేరడగం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు వడ్డె వెంకటమ్మ ఇల్లు సోమవారం విద్యుత్ ప్రమాదానికి గురై దగ్ధమైన విషయం తెలుసుకోని వారి కుటుంబాన్ని కలిసి వివరాలు అడిగి ఐదు వేల రూపయల ఆర్థిక సహాయం అందించి విలువైన వస్తువులు,సామాగ్రి పెట్టుకొనే బీరువాను కూడా అందిస్తానని హామీ ఇచ్చిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోళ్ల రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజ్,బిజెవైఎం జిల్లా కార్యదర్శి మంజునాథ్,బూత్ అధ్యక్షులు పి.వినోద్,యువనాయకులు చంద్రశేఖర్ రెడ్డి,భీమేష్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : మక్తల్ యస్ఐ2 ఆచారి.



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐ పి యస్ ఉత్తర్వుల మేరకు సమాజంలో అసాంఘిక శక్తులు, అల్లరి మూకల నుండి ప్రజలకు రక్షణ కల్పించడానికి, ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని యస్ ఐ 2 ఆచారి తెలిపారు.మంగళవారం సాయంత్రం మక్తల్ టౌన్ లో, సమస్యాత్మక గ్రామమైన జక్లేర్ లో మక్తల్ పోలీసులు, కేంద్ర బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షించడానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తుంటారని ప్రజల్లో మనోధైర్యం కల్పించడంతోపాటు గ్రామాలు పట్టణాలలో ప్రశాంత వాతావరనం నెలకొల్పేందుకు పోలీస్ శాఖ నిత్యం కృషి చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. మక్తల్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే సంఘటన స్థలానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ చేరుకొని పరిస్థితులను చక్కదిద్దేందుకు ఏరియాపై అవగాహన కొరకు కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ అసిస్టెంట్ కమాండెంట్ వినోద్, రాపిడ్ సిఐ లు రోషన్, రాజు, మక్తల్ పోలీసులు, రాపిడ్ ఫోర్స్ పాల్గొన్నారు.

## పిఆర్‌టియు - టీఎస్ మాగనూరు మండల అధ్యక్షుడిగా బలరాం



**మాగనూరు మేజర్‌న్యూస్:** పిఆర్‌టి యు- టీఎస్ గతంలో మండల అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించిన పి. నరేందర్ ఇటీవల జరిగిన పదోన్నతుల్లో భాగంగా కృష్ణ మండలం లో పోస్టింగ్ పొందడంతో పి ఆర్ టి యు- టీఎస్ రాష్ట్ర శాఖ నియమాల ప్రకారం మాగనూరు మండలంలో అసోసియేట్ అధ్యక్షుడిగా నిర్వహిస్తున్న బాధ్యతలు నిర్వహిస్తున్న బలరాం మాగనూరు మండల అధ్యక్షుడుగా బలరాం బాధ్యతలు ఎన్ని కోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా శ్రీనివాసులు తెలుగు పండిత్ ఉజ్జల్లి అసోసియేట్ అధ్యక్షుడి పి. శ్రీనివాసులు పుంజనూరు బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి %జు%.తిమ్మన్న, రాష్ట్ర కార్యదర్శి నరసింహా రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు దీప, మండల కార్యదర్శి దేవిన్, మాజీ మండల అధ్యక్షులు పి నరేందర్, మండల ఉపాధ్యాయులు జిహెచ్ఎంలు శంకరాచార్యులు, మురళీధర్ రెడ్డి, శ్రీమతి విశాలాక్షి, పరమేశ్వరి, పావని, లక్ష్మీ ,వినోద్, వెంకటయ్య, లక్ష్మణ్ , రాజు నాయక్, సాయిబాబా, చంద్రశేఖర్, హుస్సేన్, నాగేష్, సి ఆర్ పి ఎల్లా గౌడ్ పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం




















**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** ఈ రోజు కార్యక్రమం ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు అమ్రాబాద్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయంలో మరియు ప్రత్యేక కూడళ్ళు, రోడ్లను ,శుభ్రం చేయడం జరిగింది వ్యక్తిగత మరుగుదొడ్ల పైన,చెత్త సేకరణ పై అవగాహన కల్పించడం జరిగింది ఇప్పుడు ఉన్న వర్షాకాలం కాబట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి, ఖైరత్, గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి మల్లేష్, అబ్బు, విక్రమ్, సాజిత్, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గ్రామాలలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదరపు కలెక్టర్ కె, సీతారామరావు అధికారులకు ఆదేశించారు. అనంతరం సెక్రిగేషన్ షెడ్యూలును ఆయన పరిశీలించారు, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మిషన్ భగీరథ త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు, ఆయన వెంట ఆర్డీఓ శ్రీను నాయక్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, డి ఆర్ డి ఏ ఏపీడీ శ్రీపాద్ స్థానిక పాఠశాలలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం పోలేపల్లి గ్రామం పర్యటించారు. త్రాగునీటి సమస్య, వాటర్ ట్యాంక్ క్లీనింగ్, సెగ్రేకేషన్ షెడ్డు, డంపింగ్ యార్డ్ లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ కుమార్, ఎంపీవో సరోజ, ఏపీఓ విజయ భాస్కర్, ఈసీ కృష్ణయ్య, టెక్నికల్ అసిస్టెంట్ వేణు గోపాల్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి నారాయణ, హెడ్ మాస్టర్ వెంకట్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి విఓఏ లు ఫాతిమా,చెన్నమ్మ అంగన్ వాడి టీచర్స్ ఆశ కార్యకర్త గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఐజ.మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం - స్వచ్ఛ ధనం - పచ్చ ధనం కార్యక్రమం లో భాగంగా మంగళవారం పట్టణ పరిధిలో మునిసిపల్ కమిషనర్ శ్రీ లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయుటను లిజిల్లా అదనపు కలెక్టర్ శ్రీ నర్సింగ రావ్ పరిశీలించారు. కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ శ్రీ అశోక్ రెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న జూనియర్ అసిస్టెంట్ విజయ్ ప్రకాష్ , వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు, సిబ్బంది, మహిళా సంఘాల ఆర్ పి లు,తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేరాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు పర్వపాకుల శేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బల్ రాం నగర్ కాలనీలోని కాలనీవాసులకు పరిసరాలు పరిశుభ్రత గురించి పలు సూచనలు చేశారు, చెత్తను ఎక్కడ బడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలోనే వెయ్యాలన్నారు, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కర్ యాదగిరి, అంగన్వాడి టీచర్ సుజాత, కాలనీవాసులు సైదులు యాదవ్, మహమూద్, జైలు అనూష, చంద్రయ్య, రుక్మిణి, పరుశరాములు, తదితరులు ఉన్నారు.

**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలోని వాటర్ ట్యాంకు లో మంగళవారం నాడు గ్రామపంచాయతీ సిబ్బంది మంచినీళ్లను క్లోరినేషన్ చేశారు, సీజనల్ వ్యాధులు, మంచినీళ్ల ద్వారా, గాలి ద్వారా, బ్యాక్టీరియా ద్వారా వ్యాధులు ప్రబలుతాయి, అందులో భాగంగా మంచినీళ్ల నుండి వచ్చే వ్యాధులను నివారించడం కోసం వాటర్ ట్యాంకు ద్వారా ఇళ్లకు సరఫరా అవుతున్న నీళ్లలో క్లోరినేషన్ చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది సైదులు తదితరులు ఉన్నారు.

**అలంపూర్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మున్సిపాలిటీలోని పచ్చని వాతావరణంకు తోడ్పాటు అందించాలని మునిసిపల్ కమిషనర్ సరస్వతి చైర్పర్సన్ మనోరమ స్పెషల్ అధికారి శ్రీధర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం రోజు స్వచ్ఛదనం పచ్చదనం లో భాగంగా అల్లంపూర్ మున్సిపాలిటీలోని మున్సిపల్ కార్యాలయంలో చెట్లను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే మున్సిపాలిటీ కార్యాలయం నందు ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ చైర్పర్సన్ ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వాటర్ లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

**చారకొండ: మేజర్ న్యూస్ :** మొక్కల సంరక్షణతోనే మానవుల మనుగడ అని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ సీతారామరావు అన్నారు. మంగళవారం మండలంలోని జూపల్లిలో ప్రత్యేక అధికారి, తహసీల్దార్ ప్రమీల అధ్వర్యంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని కల్వకుర్తి దేవరకోండ ప్రధాన రహదారి వెంట మొక్కలను నాటి నీరు పోసారు. కార్యక్రమంలో డిపిఓ కృష్ణ, డిఎల్పిఓ శ్యాంసుందర్, తహసీల్దార్ కేసి ప్రమీల, ఎంపిఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, నాయకులు బాల్రాజు, గ్రామస్తులు పరంజ్యోతి, అశోక్, శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** త్రాగునీటి వనరుల దగ్గర శుభ్రం చేయుట, క్లోరినేషన్, టెస్టింగ్ పనులను పర్యవేక్షించుటకు గాను రాంలాల్ మండల ప్రత్యేక అధికారి గారితో కలిసి చిన్నముద్దునూర్, కార్వాంగ, తాళ్లపల్లి, నడిగడ్డ, గౌరారం గ్రామాలను సందర్శించడం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించడం, పంచాయతీ కార్యదర్శులకు ఈ ప్రత్యేక కార్యక్రమంలో చేయవలసిన పనులను పారదర్శకంగా చేపట్టి పూర్తిచేయుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది. అలాగే గౌరారం గ్రామంలో కీ.. శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. కార్వంగ %గ్రామ% మరియు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులచే స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్శనలో ఎంపీడీఓ వి కృష్ణయ్య . లింగయ్య, ఎంపీఓ, గ్రామాల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు, %ూచీవీం% మరియు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగినది. ఎంపీడీఓ లు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో మూడవ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా మక్తల్ ప్రాజెక్టు అధికారి సీడీపీఓ సరోజిని ఆధ్వర్యంలో అక్షర అభ్యాసం మరియు తల్లిపాల విశిష్టత గురించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అరవింద్, మరికల్ గ్రామ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఐసీడీఎస్ మరికల్ మండల సూపర్వైజర్ మహేశ్వరి, మరికల్ అంగన్వాడి టీచర్స్ చంద్రకళ, భారతమ్మ, పుష్ప, బాలమణి, శైలజ, హైమావతి, లక్ష్మమ్మ, సుమిత్ర, బాలమ్మ, ఆయాలు విద్యార్థులు, గర్భిణీలు ,బాలింతలు పాల్గొన్నారు.

## జీఎస్టీ సినిమా దర్శకుడు ఆత్మహత్య

### అన్న మృతి చెందాడని బాధతో తప్పిపోయిన తమ్ముడు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన జిఎస్టి సినిమా దర్శకుడు జానకి రాముడు(40) హైదరాబాదు లోని కూకట్పలి ప్రాంతంలో తన ఇంట్లో సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు గోపాల్పేట గ్రామానికి చెందిన జానకిరామ్ గత కొంతకాలంగా హైదరాబాదులో ఉంటూ కష్టపడి అంచలంచలుగా ఎదుగుతూ జిఎస్టి సినిమా దర్శకుడుగా పనిచేసి సినిమాను విడుదల చేశారు అయితే ఆర్థిక ఇబ్బందుల లేక అనారోగ్యము కారణము తను ఉంటున్న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు కాగా ఈ విషయం తెలుసుకున్న జానకిరామ్ తమ్ముడు గోపాల్పేటలో భావోద్వానికి గురై ఇంట్లో నుండి ఎవరికి చెప్పా పెట్టకుండా తన మోటార్ సైకిల్ తీసుకొని వెళ్ళిపోయాడు తన ఫోన్ స్విచాఫ్ చేసుకున్నాడు దీంతో గ్రామంలో విషాద ఛాయలు ఆల్ముకున్నాయి.

## గుండెపోటుతో ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలు మృతి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ప్రయాణిస్తున్న ప్రయాణిక ూరాలు మంగళవారం గుండెపోటుతో మృతి చెందినట్లు తోటి ప్రయాణికులు తెలిపారు ఉరుకొండ మండలం తిమ్మనపల్లి గ్రామానికి చెందిన పాతర్ల చంద్రమ్మ 65. తిమ్మన్నపల్లె నుండి షాద్ నగర్ తన కూతురు దగ్గరికి వెళ్లేందుకు ఉదయం బస్సు ఎక్కింది కొంత దూరం ప్రయాణించిన అనంతరం బస్సులో ఉన్న ఫలంగానే కుప్పకూలిపోయింది వెంటనే బస్సులో ఉన్నవారు గమనించి డ్రైవర్ కు తెలపడంతో బస్సును పక్కకు నిలిపివేశారు. ప్రయాణికులు ఆధార్ కార్డు ఆధారంతో కుటుంబ సభ్యులకు తెలియజేశారు కుటుంబ సభ్యులు సంఘటన చేరుకొని మృతి చెందిన మహిళను తన సొంత గ్రామానికి తీసుకెళ్లారు మృతురాలికి ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు.

## కొత్తపల్లి హాస్టల్ నుంచి తప్పిపోయిన గిరిజన విద్యార్థి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థి నితిన్ నాయక్ (15) తప్పిపోయిన విషయం పాఠశాల వార్డెన్ అతని తండ్రి దేవెందర్ నాయక్ కు సమాచారం ఇచ్చారు.ఆ విద్యార్థి ఆచూకీ లభ్యం కాలేదు అని దేవేందర్ నాయక్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు ప్రశంసనీయం

**కోయిల్ కొండ మేజర్ న్యూస్ :** తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణకుఅందించిన సేవలు ప్రశంసనీయమని మాజీ సర్పంచ్ కృష్ణయ్య తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గౌరవ అధ్యక్షులు రాంపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య. రుద్రాచారి. సత్యనారాయణ చారి .రాజు చారి వెంకటాచారి .మోహన్ చారి .కిట్టు. గ్రామ పెద్దలు నారాయణ గౌడ్ . కురుమయ్య. శ్రీనివాసులు. నర్సింలు. రాజు. లక్ష్మీనారాయణ గౌడ్ .శేఖర్. నరేష్. అప్పి. భరత్. పాల్గొన్నారు.

# విద్య అభివృద్ధికి ప్రభుత్వం కృషి.

### - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎమ్మెల్యే. జి. మధుసూదన్ రెడ్డి





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బండర్ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు .ప్రభుత్వం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందన్నారు.పచ్చదనం పరిశు భ్రత పై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.పరిశుభ్రమైన త్రాగునీరు సరఫరా చేసేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.పరిశుభ్రత పచ్చదనం పై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే సత్ఫలితాలు ఇస్తాయన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న మౌలిక సమస్యలను గుర్తించి పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాపాలన అందిస్తున్నామన్నారు.ఇటీవల మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని ఈ కళాశాలలో జూనియర్ లెక్చరర్ భర్తీ చేసేలా కలెక్టర్ కృషి చేయాలని కోరారు.గ్రామంలో అసంపూర్తిగా ఉన్న జడ్పీ హైస్కూల్ నిర్మాణాన్ని పునః ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకొచ్చారు.గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే రోగాలు దూరమవుతాయని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు.నెలలో మూడుసార్లు తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి మంచినీరు సరఫరా చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.పరిసరాల చుట్టూ నీటి నిల్వల కారణంగా దోమలు ఉత్పన్నమై రోగాల బారిన పడతారని ఎప్పటికప్పుడు నీటి నిల్వలు ఉంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.గ్రామస్థాయి అధికారులు మంచినీటి సరఫరా పై దృష్టి సారించి గ్రామస్తులకు స్వచ్ఛత నీరు అందించాలని, పరిశుభ్రతపై అవగాహన కల్పించడంలో అధికారులతో పాటు విద్యార్థుల పాత్ర ఉండాలని ఆమె కోరారు. మొక్కలు నాటడమే కాదు సంరక్షణ బాధ్యత కూడా గ్రామస్తులు తీసుకోవాలనన్నారు.జూనియర్ కళాశాల లోని జూనియర్ లెక్చరర్ల భర్తీపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో ఉన్న నీటి ట్యాంకును ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ,ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, ఎపిఓ నవీన్ కుమార్, ఏపిఎం విష్ణు చారి ,ఎంపీ ఓ అనిల్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, మాజీ కో ఆప్షన్ మహమూద్, నాయకులు. వట్టెం శివకుమార్. మాజీ ఎంపిటిసి. శ్రీనివాస్ రెడ్డి. ఎద్దుల మధుసూదన్ రెడ్డి రెడ్డి. అనిల్ రెడ్డి. పర్దిపూర్ వెంకటేష్. శివన్న. జానకిరామ్, దోకూరు రాము, బత్తుల వెంకటేష్, మొగిలన్న, జంగం. రవి.మహేష్ గౌడ్. బత్తుల నరేష్. నారాయణ. తదితరులు ఉన్నారు.

## విధి నిర్వహణలో చనిపోయిన కృష్ణవేణి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఇటీవల మృతి చెందిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని కృష్ణ వేణి మృతి చెందిన విషయం పై తోటి ఉద్యోగస్తులు అందరూ కలిసి 50000వేల రూపాయల ఆర్థిక సహాయం చేసారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ నరేష్ చంద్ర మాట్లాడుతూ కృష్ణ వేణి చనిపోయిన సందర్భంగా ఔట్సోర్సింగ్ ,కాంట్రాక్టుగా పనిచేస్తున్న ఉద్యోగస్తులు చనిపోతే వాళ్లకి ఎలాంటి భద్రత లేదు అని భావించినటువంటి తోటి ఉద్యోగస్తులందరూ కలిసి ఆమె కుటుంబానికి ఎంతో కొంత ఆర్థికంగా సహాయం అందించాలని ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె కుమారుడిని నవీన్ ను పిలిపించి,50000/-వేల రూపాయలను డాక్టర్ నరేష్ చంద్ర మెడికల్ ఆఫీసర్ ద్వారా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయం ఎంత చేశామన్నది ముఖ్యం కాదు ఎంతో కొంత అందించాలని మనమందరం కలిసి సహాయం అందించడం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నామని ఇంకా బాబు పై చదువులకు ఏమైనా అవసరమైతే అందిద్దామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగస్తులు శ్రీజ తేజశ్రీ కృష్ణయ్య రాములు పీహెచ్ ఎన్ బాలమ్మ సూపర్వైజర్స్ శ్రీనివాస్ విజయమ్మ జయశీల హెల్త్ అసిస్టెంట్ లు శరభలింగం, లక్ష్మీ రమణ శ్రీనివాస్ జగదీష్ చంద్ర ,భవాని సింగ్ వినోద్ కుమార్,సువార్త భాగ్యలక్ష్మి,ఉషారాణి, పుష్పలత,మాధవి,లక్ష్మీ దేవమ్మ సంతోష, మరియమ్మ ,రామేశ్వరమ్మ కె రాములమ్మ జి రాములమ్మ అసిఫా బేగం,బాలేశ్వరి,కే భాగ్యలక్ష్మి ,పుష్పమ్మ, వసుంధర పుష్పలత,ఇందిర,జ్యోతి,శకుంతల,అలవేలు,రమాదేవి శ్రీనివాసులు మండలంలోని ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం.

### - బీఆరెస్ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య జయశంకర్ సార్ 90 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయము ఆవరణములో ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ కు తోడుగా ఉండి సకల జనులను కూడగట్టడానికి ఎంతో శ్రమ పడ్డారని అన్నారు. తెలంగాణ ఆవశ్యకతను ప్రజలకు తెలపడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత బంగారు తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ లేకపోవడం బాధాకరమని అన్నారు. వారు లేకున్నా వారి సిద్ధాంతాన్ని ముందుకు నడపటానికి బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,సింగల్ విండో అధ్యక్షులు మాడెమోని నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెండే లక్ష్మయ్య,మాజీ ఎంపీపీ కే. శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విస్లావత్ చందర్ నాయక్, మాజీ మూడ డైరెక్టర్ గండుచెన్నయ్య, మండల ప్రధాన కార్యదర్శి కర్ణం ప్రతాప్,నవాబుపేట మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు తాహేర్, నాయకులు మెండే అంజయ్య, కృష్ణ గౌడ్,రాజు నాయక్, నర్సింలు, సంపత్, ఫయాజ్, ,ఇర్ఫాన్,జానకి రాములు మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మరికల్ తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు**

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో మంగళవారము తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జమీల్ ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను కొనియాడారు. తెలంగాణ ఏర్పాటుకు ఎన్నో విధాలుగా కృషిచేసిన ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని తహసీల్దార్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, జూనియర్ అసిస్టెంట్ చరణ్, ఆర్ఐలు సుధాకర్ రెడ్డి, దండు శ్రీశైలం, కంప్యూటర్ ఆపరేటర్ లు రవి, శ్రీకాంత్, కార్యాల సిబ్బంది తదితరులు శిరీష, హన్మంతు, నాగమణి, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి**

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ సాధనే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నారాయణ పేట మాజీ శాసనసభ్యుడు రాజేందర్ రెడ్డి ఆ మహనీయుడికి నివాళి అర్పించారు. ఒకరిని యాచించడం కాదు.. ఇక్కడి ప్రజలే శాసించే తెలంగాణ కావాలి' అన్న జయశంకర్ మాటల స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, పెద్ద సారు కోరుకున్న విధంగా తెలంగాణలో ప్రజాస్వామిక సంస్కృతిని ప్రజా ప్రభుత్వం తిరిగి నిలబెట్టిందని ఎస్.రాజేందర్ రెడ్డి ఒక సందేశంలో పేర్కొన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయములో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆ మానీయుని చిత్రపటానికి పూల మాలవేసి ఘననివాళులు అర్పించిన పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, వార్డు కౌన్సిలర్, కమిటి మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి**

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా అధ్యక్షతన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ సత్యన్న, నాగభుషణం, పవన్ కుమార్, నాగరాజు, శ్రీనివాస్, నరేష్ బాబు, మగ్బుల్ అహ్మద్, తదితర అధ్యాపక బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక నది అగ్రహారం పీజీ సెంటర్ గద్వాలలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అర్పించిన మహనీయులు , తెలంగాణ జాతి పిత ఆచార్య జయ శంకర్ సార్ అని, ఆయన సేవలు మరువలేనివని, వారి ఆచరణ భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలను, సంస్థ లను ఏకం చేయడంలో సారు కీలక భూమిక పోషించారన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నేటి విద్యార్థులు ప్రయాణిస్తూ భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు బండరపల్లి అరవింద్ గారు, శ్రీమతి సబిత గారు ,డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, వి. గణేష్, డాక్టర్ మహేందర్, డాక్టర్ గోపీనాథ్ రాథోడ్, డాక్టర్ రవి శరీన్, మహమ్మద్ రఫీ, గట్టయ్య, ఆంజనేయులు, లక్ష్మయ్య, డా. శ్రీవైష్ణవ వేణుగోపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు**

**లింగాల, మేజర్ న్యూస్:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆచార్య జయశంకర్ సేవలు చిరస్మరణీయమని లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను లింగాలలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఆయన తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండయ్య, వెంకటేశ్వర శర్మ, శంకరయ్య, పురుషోత్తం, నరసింహ,శేఖర్, కవితా రాణి, రామచంద్రం, మహేశ్వరి, శశికళ, యాదమ్మ, సుజాత, ధరమ్ సింగ్, షమిమ్,పిడి వసంత్,ఫర్హాన తదితరులు పాల్గొనారు.

**జయశంకర్ సేవలు మరువలేనివి**

**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ఆశయ సాధనకు ఆయన చేసిన సేవలు మరువలేనివని ,తన జీవితాన్ని ఉద్యమ భావాజాల వ్యాప్తి, తెలంగాణ కోసమే అంకితం చేసిన గొప్ప స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఆనంతరం విద్యార్థులకు చాక్లెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయులు రాధా రాణి, మరియు ఆంజనేయులు, శివయోగి, శివమ్మ, భోజన సిబ్బంది

తెలంగాణ ఉద్యమాన్ని గల్లి నుంచి ఢిల్లీ దాకా వ్యాప్తి చెందడంలో ప్రొఫెసర్ జయశంకర్ గారు నిర్వి రామ కృషి చేశారని, ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రవీందర్,బోధనేతర సిబ్బంది సూర్య,యూసఫ్ ఖాన్ సంతోష్, బల్లిక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.....**

నర్వ మేజర్ న్యూస్: నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో మన రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ గౌడ్, వి వో ఏ సిహెచ్ గోపాల్, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.


























సురేఖ, నర్సమ్మ, పద్మమ్మ ,మున్ని బాయి, వెంకటేష్, రామప్ప, శేఖర్ ,హనుమంతు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి**

**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పల పహాడ్ గ్రామంలో యువజన నాయకుడు కంకణాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## -ప్రొఫెసర్ జయశంకర్ గొప్ప దార్శనికుడు -రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి-

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** మంగళవారం పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా మధుసూదన్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని అన్నారు. జీవితాంతము తెలంగాణ యొక్క అస్తిత్వం కోసం పోరాడారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో 1969 నుంచి 2009 వరకు అవిశ్రాంతంగా పోరాడారని,

**ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**

**మక్తల్ మేజర్ న్యూస్ :** సిద్ధాంతకర్త, గొప్ప ఉద్యమకారుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సేవలు మర్చిపోలేనివని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి పురస్కరించుకొని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ చేసిన కృషి అనిర్వచనీయమని అన్నారు. స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమైనది. వారి స్ఫూర్తి మరిచిపోలేనిదని కోనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, ఎండి సలీం, మాగనూరు మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, టౌన్ అధ్యక్షులు చిన్న హనుమంతు, జుట్ల శంకర్, అన్వర్, నరసింహారెడ్డి, ఈశ్వర్ యాదవ్, సోంభూపాల్ గౌడ్, మైమూద్, కుమ్మరి రవి, శివారెడ్డి, అశోక్ గౌడ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ కళాశాలలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు**

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. రాజేంద్రప్రసాద్, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పాల్గొని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, తెలంగాణ అంటే మొదట గుర్తుకు వచ్చేది ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని తన చివరి శ్వాస వరకు రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తి అంటూ ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ, విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడే ఆయన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ కోసం 1952 నుండి సాగిన మూడు ఉద్యమాలలో భాగస్వామ్యం కావడంతో పాటు సారథ్యం వహించారని గుర్తు చేస్తూ గల్లీ నుండి ఢిల్లీ దాకా మళ్లీ ఢిల్లీ నుండి అంతర్జాతీయంగా తెలంగాణ కోసం తన పోరాటాన్ని వ్యాసాలు, పరిశోధనలు, ఉపన్యాసాల రూపంలో వినిపించి స్వార్థం లేకుండా నిస్వార్థంతో తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర పోషించిన అసలైన సిద్ధాంతకర్తగా, తెలంగాణ జాతిపితగా చరిత్రపుటల్లో నిలిచిపోయే మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్, అధ్యాపకులు డాక్టర్. పద్మ అనురాధ, డాక్టర్. శ్రీదేవి, మధుసూదన్ శర్మ, డాక్టర్ హరిబాబు, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**పాఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం**

**- ప్రిన్సిపల్ ఎం ప్రకాష్ రెడ్డి**

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అందించిన ఆశయాలను కొనసాగిద్దామని సీ ఎల్ ఆర్ విద్యా సంస్థ ఆర్ జి రెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా సి ఎల్ ఆర్ విద్యాసంస్థలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ ప్రిన్సిపాల్స్ మర్యాద ప్రకాష్ రెడ్డి , తోపాటు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ సార్ జయంతి

**- బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్**

**- ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు**

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం మరో ఉద్యమం చేయాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ కు బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. 90వ జయంతిని పురస్కరించుకొని బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గు పల్లి కృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 1952 మొదలైన నాన్ ముల్కి ఉద్యమంతో పాటు 1969లో మొదలైన తెలంగాణ ఉద్యమంలో నిరంతరం స్వరాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడుతూ మరోవైపు తెలంగాణ ఏర్పాటు ఆవశ్యతను తెలిపేలా రచనలు చేపట్టారని అన్నారు. సామాజిక తెలంగాణ ఏర్పాటు ధ్యేయంగా తన జీవితాన్ని ఉద్యమానికే అంకితం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ప్రకాష్ చారి, బీసీ సేన నాయకులు, బొల్లెమోని నిరంజన్, గొడుగు నరసింహులు, సురభి విజయ్ కుమార్, లింగంపేట్ శేఖర్, వడ్లని శేఖర్ యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు బీంరాజ్, గోనెల రాధాకృష్ణ, సురభి రఘు, గోపాల్, యాదయ్య, రాములు, సురభి ఆంజనేయులు, శివశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రొఫెసర్ జయశంకర్ చూపిన బాట అనుసరణీయం**
**- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చూపిన బాట అందరికీ అనుసరణీయం ఆయన చూపిన బాటలో నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల ఆవరణంలోని బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని పేర్కొన్నారు. ఆయన త్యాగాలను గుర్తించి ప్రభుత్వం ఆగష్టు 6న జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తోంది" అని అన్నారు. ఆయన జీవితం మరియు వారి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చిత్తశుద్ధితో అర్హులైన పేదవర్గాల వారికి అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ కాంతమ్మ, ఎ.ఓ వీరభద్రప్ప, ఎస్సీ కార్పొరేషన్ ఈడి రమేష్ బాబు, బి.సి. సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి సరోజ, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రొఫెసర్ జయశంకర్ కు 91 వ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా అడిషనల్ ఎస్పీ Ch. రామేశ్వర్**

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమాన్ని వెన్నెముకగా ఉండి నడిపించినటువంటి ప్రొఫెసర్ జయశంకర్ కు 91వ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీసు నందు నాగర్ కర్నూల్ జిల్లా ఎడిడిఎల్ఎస్పి సిహెచ్ రామేశ్వర్ గారి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ గారి పటానికి పూలు జల్లి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఏ ఆర్ ఎ డి డి ఎల్ ఎస్ పి టి ఎ భరత్ , ఏఓ కృష్ణయ్య ,సిఐ ఉపేందర్ రావు , ఆర్ఐ జగన్,%మీా =×% రాఘవరావు ,%=ా×% గౌస్ పాషా తో పాటు దాదాపుగా 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది, అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వరరావు గారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ గారి జీవిత చరిత్రను వారు తెలంగాణ స్టేట్ రావడానికి చేసిన సేవలను పోలీస్ సిబ్బందికి తెలిపారు.

**మహనీయులకు ఘన నివాళులు**

**ఐజ.మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఎం ఆర్ సి భవనం ముందున్న ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఐజ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలతో ఘన నివాలులు అర్పించారు.అలాగే ఐజ పట్టణం అంబేద్కర్ సర్కిల్లో ప్రజా యుద్ధనౌక, తెలంగాణ పోరాట యోధుడు గద్దర్ మొదటి వర్ధంతిని ఘన నివాళి.ఈ సందర్భంగా వక్తలు మహనీయుల అడుగుజాడల్లో నడవాలని, వారి ఆశయాలను కొనసాగించాలని, వారు కలలుగన్న బంగారు తెలంగాణను సామాన్య ప్రజలకు అందించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ రెండు కార్యక్రమాలలో అఖిలపక్ష కమిటీతోపాటు మండల పట్టణ ప్రముఖులు సామాజిక ఉద్యమకారులు పాల్గొన్నారు.

**ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు**

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, ఆర్డీఓ శ్రీను నాయక్, ఎంపీడీవో వెంకట్రాములు, కార్యాలయ సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అదేవిధంగా విశ్వబ్రాహ్మణ సంఘం, బీసీ సబ్ ప్లాన్ సదన కమిటీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రొఫెసర్ జయశంకర్ సార్















జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, తెలంగాణ సాధనకు జయశంకర్ సార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షుడు రాజేందర్,విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు గంగాధర్ చారి,రమేష్ బాబు,యాదగిరి చారి, రాంభూపాల్ రెడ్డి, వేణు,శంకర్, దయాకర్,బాబీ, కల్యాణ్, శివ, ఏపీఓ రాజు, రమేష్ యాదవ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**నివాళులర్పించిన జడ్చర్ల కౌన్సిలర్లు**

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించి, తన జీవితాన్నే త్యాగం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు జడ్చర్ల మున్సిపల్ కౌన్సిలర్లు ఘనంగా నివాళులర్పించారు. జడ్చర్ల మున్సిపల్ ఆఫీస్ లో మంగళవారం మునిసిపల్ సిబ్బందితో కలిసి ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, చైతన్య చౌహన్, శశికిరణ్, లత, విజయ్, కుమ్మరి రాజు, జ్యోతి, నందకిషోర్ గౌడ్, బుక్క మహేష్, ఉమా శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

**ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ రాజు నాయక్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి జయశంకర్ అని ఆయన అడుగుజాడల్లో నడవాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి. అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకై కృషి చేద్దాం ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి**

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను లెక్కలతో సహా ప్రజలకు విద్యార్థులకు, మేధావులకు, అందరికీ వివరించి తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా నిలచిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అన్నారు. అదేవిధంగా ఈరోజు మనందరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నాము అంటే ఆయన అందరిని ఉద్యమంలో ఏకతాటి పైకి తీసుకొచ్చి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడానికి ప్రతి ఒక్కరిని మెప్పించిన వ్యక్తి అన్నారు. చివరికి ఆయన తన యొక్క జీవితాన్ని పణంగా పెట్టి బ్రహ్మచారిగా ఉండి చివరి దశలో తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని చూడకుండానే అమరుడైన మేధావి అన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రంలో ఏ ఆశయ సాధనకై కృషి చేశాడో ఆ ఆశయాలను నెరవేర్చే విధంగా మనమందరం కూడా కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్....!!**

**-అదనపు ఎస్పి రియాజ్ హూల్ హక్**

**నారాయణపేట, మేజర్ న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ పూల మాల వేసి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజల యాస, బాషా, సంస్కృతులు, జీవన విధానం పై పూర్తి అవగాహన ఉన్న జయ శంకర్ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు వ్రాసి తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారని, జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో సకల జనులను భాగస్వామ్యం చేయడానికి 'తెలంగాణ భావజాల వ్యాప్తి–ప్రజా ఆందోళనలు–రాజకీయ ప్రక్రియ'లకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రాధాన్యత ఇచ్చారు. తన జీవితాన్ని తెలంగాణ ప్రజాశ్రేయస్సు కోసమే వెచ్చించి, హక్కుల ఉద్యమాలతో మమేకమై, తెలంగాణ ఆత్మగౌరవ పోరాటాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రం ను సాధించడం లో ఆయన కృషి ఉందని తద్వారా ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాలు అందుతున్నాయని అదనపు ఎస్పీ గారు కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన దానిని ఎలా అభివృద్ధి చేసుకోవాలో అనీ జయశంకర్ సారు కళలు కన్నారో దానిని సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దానిలో మనమందరం భాగస్వామ్యులు కావాలని అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎన్ లింగయ్య, ఆర్ ఐ నరసింహ, ఆర్ ఎస్ ఐ శివ శంకర్, అర్ముడు రిజర్వ్ పోలీస్, డీపీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**

**మాగనూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మాగనూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సురేష్ కుమార్ తెలంగాణ రాష్ట్రం కోసం మూడు శతాబ్దాలుగా పోరాటాలు చేసిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిటి. సురేష్ , ఆర్ ఐ శ్రీశైలం, రెవెన్యూ సిబ్బంది, ఎంపీ ఓ. విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండల పరిధిలోని క్యతాన్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాల లో షేర్ కృష్ణా రెడ్డి సత్యనారాయణ రెడ్డి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం మూడు శతాబ్దాలుగా పోరాటాలు చేసిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు.

## మాదాసి కుర్వలను అన్ని విధాలుగా ఆదుకుంటాం - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మాదాసి కుర్వలను తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. మంగళవారం ఆయన నివాసంలో మాదాసి కుర్వ/మాదారి కుర్వ సంఘం కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. మాదాసి కుర్వలకు ఎస్సీ సర్టిఫికెట్లను అందజేయాలని, అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో ఉచిత గొర్రెల పథకంలో భాగంగా డీడీలు కట్టిన వారికి గొర్రెలు ఇవ్వలేదని, అలాంటివారికి తిరిగి నగదు అందజేయాలని కోరారు. దీంతోపాటు నూతనంగా ఏర్పాటు చేసే పశువుల సంతలో గొర్రెలు, కోళ్లకు సైతం స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, తాలూకా అధ్యక్షులు వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలరాజు, తాలూకా గౌరవాధ్యక్షులు ముస్లాయిపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి నర్సింహులు, భూత్పూర్ హన్మంతు, శ్రీనివాస్ టీచర్, లింగప్ప, లింగం, పంచలింగాల బీరప్ప, భూత్పూర్ బత్తలప్ప, ఇతర మాదాసి కుర్వ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉండే బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. దమగ్నాపూర్ లోని ఎంఎల్ఏ. స్వగృహంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.మండలంలోని పర్దిపూర్ గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి. కుర్వ మల్లప్ప, మండల కేంద్రం కు చెందిన మామిళ్ల శివన్న. విద్యుత్ షాక్ తో ఇటీవల మృతి చెందడంతో విద్యుత్ శాఖ నుంచి ఒక్కొక్కరికి రూ. 5.00000 లక్షల. చొప్పున 3. ముగ్గురికి కలిపి రూ 15.00000 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అధికారులతో కలిసి అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి. నరేందర్ రెడ్డి. మండల విద్యుత్ ఏఈ సురేష్ బాబు దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కోఆప్షన్ మహమూద్. మాజీ ఎంపిటిసి. శ్రీనివాస్ రెడ్డి. మండల కాంగ్రెస్ నాయకులు. వెంకటేష్. గంజి. బాలరాజ్ . శేఖర్. శివరాజ్. బురనప్ప. శ్రావణ్. పి. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జెల్లి రోడ్డు మరమ్మతులను వెంటనే చేపట్టాలి

### బిజెపి రాష్ట్ర సభ్యులు కనకరాజు



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉజ్జెల్లి గ్రామానికి నేరడగం కి మధ్యలో రహదారి అధ్వాన స్థితిలో ఉన్నది. కర్ణాటక సరిహద్దు గ్రామాల నుంచి గురుమిట్కల్ సైదాపురం యాదగిరి నుంచి మక్తల్ ప్రాంతానికి అత్యధిక సంఖ్యలో ఆదివారం సంతకు మరియు వ్యవసాయానికి కోసమైనా ఎరువుల కొరకు దూర ప్రాంతాల నుంచి వచ్చి వెళ్లడానికి అనుకూలమైన రోడ్డు ఉండడం వలన కర్ణాటకవాసులు వచ్చి వెళుతుంటారు. ఉజ్జెల్లి నుండి మక్తల్ కు వెళ్లే రహదారి అధ్వాన స్థితిలో ఉన్నది గుంతల మారి వర్షపు నీరు ఆగి పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. కావున అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డు మరమతులు చేయాలని బిజెపి రాష్ట్ర సభ్యులు కనకరాజు ప్రకటనలో తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కలెక్టర్



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ మంగళవారం నాడు దేవరకద్ర మండల పరిధిలోని మినిగోనీ పల్లి గ్రామంలోని ఆకస్మికంగా అధికారులతో కలసి పరిశీలించారు గ్రామంలోని ప్రజలకు తెలియజేస్తూ. ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే వివిధ రోగాలు వస్తాయని పచ్చదనం ప్రకృతిలో భాగంగా మొక్కలు నాటాలి ఆరోగ్యంగా ఉండాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాసులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి మండలము నుండి కనీసం మూడు ఆవిష్కరణలు నమోదయ్యే విధంగా అన్ని మండల విద్యాధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు/ ప్రిన్సిపల్స్ , జూనియర్ డిగ్రీ కాలేజీల ప్రిన్సిపల్స్ అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో, ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం గ్రామీణ ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుందని, తమ ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలు తయారు చేసే ప్రజలను అందరికీ పరిచయం చేస్తూ, ఆవిష్కరణలను ఆగస్టు 15న ప్రదర్శించే అవకాశాన్ని అందిస్తుందనీ అన్నారు. జిల్లా నుండి ఇప్పటి వరకు రెండు దరఖాస్తులు మాత్రమే వచ్చినందున అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి సారించి కనీసం మండలం నుంచి మూడు ఆవిష్కరణలు వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఎంట్రీలను సమర్పించే సమయాన్ని ఈనెల 10 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ దరఖాస్తు ప్రక్రియ చాలా సులువుగా ఉంటుందని, ఆవిష్కర్తలు వాట్సాప్ ద్వారా 9100678543 కు తన దరఖాస్తులను సమర్పించవచ్చు. వారి యొక్క పేరు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణ గురించి 100 పదాల వివరణ, 4 అధిక రిజల్యూషన్ చిత్రాలు మరియు రెండు వీడియోలు (2 నిమిషాలలోపు) ఉండేలా పంపించగలరు ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి సమాచారం సందేహాల కొరకు ఇన్నోవేషన్ కో ఆర్డినేటర్ నెంబర్ 9542746720 కు సంప్రదించగలరు.

## మనిషి మనుగడకు మొక్కలు అవసరం - మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** భవిష్యత్ తరాలకు మంచి చేయాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రాంగణంలో 75వ వన మహోత్సవం లో భాగంగా స్వచ్ఛదనం- పచ్చదనం లో భాగంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడిలతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు పెంచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్కో వ్యక్తి ఒక మొక్క నాటి సంరక్షించాలని, ప్రతి ఒక్కరూపది మందికి మొక్కలు నాటాలనే సంకల్పం కల్పిస్తే వన మహోత్సవం విజయవంతం అవుతుందని అన్నారు. పచ్చదనం లోకి వెళ్తే ఒత్తిడికి దూరమై ప్రశాంతత చేకూరుతుందన్నారు..అధికారులు పండ్ల మొక్కలను అధికంగా నాటేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## జయశంకర్ ఆశయాల సాధనకు సమిష్టిగా కృషి చేయాలి : ఎంఎల్‌సి కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** అధికారికంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు, ఎమ్మెల్సీ, కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్లో లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, 90వ జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన, ఎమ్మెల్సీ, కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మరియు జిల్లా అధికారులు, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశంసించారు. 1969 ఉద్యమంతో పాటు మలి విడత ఉద్యమం లోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు, యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలను చైతన్యపరుస్తూ అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. ఆయన సేవలను స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తోందని అన్నారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులూ ప్రొఫెసర్ జయశంకర్ సేవలను, కీర్తిస్తూ జయంతి వేడుకలలో కలెక్టరేట్లోని జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం హేయమైన చర్య

### - సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు సభావట్ శ్రీనివాస్ నాయక్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఎలాంటి రక్షణ లేదని ? భద్రత గౌరవం అసలే లేదని ? సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు సభావాట్ శ్రీనివాస్ నాయక్ విమర్శించారు. మంగళవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ షాద్నగర్ ప్రాంతానికి చెందిన దళిత మహిళ సునీత పై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం ! ఆమె భర్త కుమారుడిని నిర్దాక్షణ్యంగా కొట్టిన సిఐ రాంరెడ్డి తదితర పోలీసు సిబ్బందిని సస్పెన్షన్ వేటుతో సరిపెట్టకుండా ఉద్యోగాల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. పోలీసులు కొట్టిన దెబ్బలకు సునీత కూలి పని కూడా చేసుకోలేదని ! అందుకే ప్రభుత్వం ఆమెకు 50 లక్షల రూపాయల ఎక్స్రేషియా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 13 ఏళ్ల కొడుకు ను కూడా పోలీసులు కొట్టడం ? అత్యంత హేయమైన చర్య అని అన్నారు. మహిళలను పోలీసులతో గుండెలపైన తన్నిస్తున్నారని ఆవేదన చెందారు. మహిళలకు కాస్తయినా గౌరవం ఇవ్వలేని ఈ ప్రభుత్వంలో బేషరతుగా మహిళా సమాజానికి క్షమాపణ చెప్పడమే కాకుండా సునీత కుటుంబాన్ని పూర్తిస్థాయిలో ఆదుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనకు ఉద్యమిస్తామని శ్రీనివాస్ నాయక్ హెచ్చరించారు.

## స్వచ్ఛదనంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : శిక్షణ కలెక్టర్ గరిమ నరుల



**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శిక్షణ కలెక్టర్ గరిమ నరుల అన్నారు. మంగళవారం మండలంలోని ముడుమాల్‌లో పుష్కర ఘాట్ వద్ద రెండువ రోజు కొనసాగుతున్న స్వచ్ఛదనం కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మానవుల మనుగడకు మొక్కలే జీవనాధారం మొక్కల ఆవశ్యకతను వివరించారు. ఆనంతరం చారిత్రక ప్రదేశం నిలువురాళ్ళ ప్రాంతాని శిక్షణ కలెక్టర్ , ఎంపీడీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య,ఎపీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్,ఏపీఎం బస్వరాజ్, చక్రపాణి, ప్రధానోపాధ్యాయులు శేఖర్, గ్రామ స్థాయి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456